



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 12 మార్చి 2026 పేజీలు 13



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి....

## పల్లె, పట్టణాల్లో అభివృద్ధే తమ ధ్యేయం..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...
- లింగారెడ్డిగూడలో రూ.30లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి11):** పల్లె పట్టణాల్లో అభివృద్ధి సంక్షేమమే తమ ధ్యేయం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో రూ.30లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ ఎంసీ.రాజు, ఉప సర్పంచ్ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంధర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విడతల వారిగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల మన్ననలు పొందాలని, ప్రజా సేవలో మంచి పేరు సంపాధించుకునే అవకాశం మనందరికి దొరికిందని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రజా ప్రతినిధిగా మన మార్క్ అభివృద్ధిని చేసి చూపిద్దాం అన్ని

మిగతా 3లో

### ప్రభుత్వ పథకాలు... ప్రజలకు చేరేలా... గ్రామ పాలన

# అధికారులు.. సర్పంచులు చూసుకోవాలి

- అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితంగా పరిష్కరించాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్. దీపక్ తివారి


గౌతాపూర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జనవరి 11:-** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా గౌతపూర్ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు అనంతరం గ్రామ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉద్దేశించి గ్రామపంచాయతీ. పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు సేవల గురించి సమగ్రంగా అధికారులతో చర్చించారు అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలపై వార్డు సభ్యులు ప్రజలతో లేరుగా విన్నారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ నిర్మాణానికి ఇసుక కొరత తో ఇండనిర్మాణం ఆగిపోయిందని అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని బయట తెచ్చుకున్న అప్పులు మిత్తి కట్టలేకపోతున్నామని కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు ఇతర మౌలిక వసతుల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులకు సమన్వయంతో పని చేయాలని అన్నారుగ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన

మిగతా 3లో


చెంగోల్ గ్రామములో మురుగు కాల్వలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## మున్సిపల్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య


ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి11)ః** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు దామరగిద్ద, 8వ వార్డు పామెనలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహించి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా సహకరించాలన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ ఛైర్మెన్ కాసుల రాముగౌడ్,కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, దావల్గారి గోపాల్‌రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, సర్పంచుల సంఘం

మిగతా 3లో



## విద్యార్థుల కళలకు గుర్తింపు కల్పించాలి

- పెయింటింగ్స్ విక్రయానికి వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలి: కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11)ః** విద్యార్థులలోని కళలు మరుగున పడకుండా వాటికి సరైన గుర్తింపు లభించేలా ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించి అందులో వారి కృతులను అప్‌లోడ్ చేయాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. బుధవారం ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం సమయానికి పౌష్టికాహారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో అందుతున్న బోధన, సదుపాయాలపై అధికారులను అడిగి

మిగతా 3లో

## చెరువు శుభ్రం

సూర్య న్యూస్‌ఎఫెక్ట్

- పత్రిక కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు


డబుల్‌పూర్ గ్రామంలోని కుడి చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబుల్‌పూర్ గ్రామంలో ఉన్న కుడి చెరువులో వ్యర్థాలను విపరీతంగా పారబోసి పడకేసిన పారిశుద్ధ్యం అనే శీర్షికతో సూర్య పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ కథనాన్ని పరిగణలోకి తీసుకున్న ఎల్లంపేట మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ శాంతి ఆధ్వర్యంలో చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించి శుభ్రపరిచారు. పత్రికలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించి చెరువును శుభ్రపరచిన అధికారిని గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి : మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్



శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చి 10)...... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో పాల్గొని, వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేత, మెప్మా మహిళా సంఘాలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే తప్పకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వారు సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రణాళికలో చేపట్టే కార్యక్రమాల లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో వెలుగుల జిలుగులు – మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

## ఐమస్ట్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్

తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 11) : గ్రామ ప్రజల సౌకర్యార్థం, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెలతానని జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్యాదవ్ అన్నారు. జూలపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమస్ట్ లైట్లను సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ బుదవారం ఘనంగా ప్రారంభించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రతిపాదన మేరకు, జిల్లా కలెక్టర్ , ఎక్స్అఫీషియో చైర్పర్సన్ ఆదేశాల ప్రకారం డిఎంఎఫ్టి నిధులతో గ్రామంలో ఐమస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శేఖర్యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కూడళ్లలో చీకట్లు తొలగించి, రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరి సహకారంతో జూలపల్లి గ్రామాన్ని మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులతో పాటు ఉప సర్పంచ్ ఈ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బి తిరుపతి, శీను, వార్డు సభ్యులు వి. సుమిత్ర రాఘవేందర్ ముదిరాజ్, బి. శోభ అశోక్ ముదిరాజ్, జి. అల్లాజీ గౌడ్, ఎ. సాయి కుమార్, ఈ. శ్రీశైలం గౌడ్, సంజీవ, జి. జగదీశ్ గౌడ్, పాత్లావత్ ఉనెమ్మ లస్కర్ల సహకారంతో లైట్లను ఏర్పాటు చేసినట్లు శేఖర్యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, సురేందర్ రెడ్డి, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చింటు, బి. అనిల్, అరుణ్, జి. నరసింహ, ఎస్. శ్రీను, డి. అశోక్, శేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, జి. సత్యం, బి. మధు, లక్ష్మయ్య, ఈ. బాలకృష్ణ, గిరి, దేవుల, బి. సాయికుమార్, జి. శ్రీకాంత్, తరుణ్ తో పాటు జూలపల్లి గ్రామ ప్రజలు, యువత, తదితరులు పాల్గొన్నారు.







# ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 11) పట్టణంలోని దుకాణాల యజమానులు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ఆయన పర్యటించి. లైసెన్స్ తీసుకొని దుకాణాలను ఆయన సందర్శించి యజమానులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్సులు తీసుకొని పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. లేనిచో దుకాణాల యజమానుల పై శాఖ పర మైన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా హోటళ్ళు, రెస్టారెంట్లు, వైన్స్ షాపు లను సందర్శించి, ఆయా హోటల్స్ యజమానులు పరిశుభ్రత పాటించి, కస్టమర్లకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. శుభ్రత పాటించని హోటల్స్,ట్రేడ్ లైసెన్స్ తీసుకొని దుకాణాల యజమానులకు జరిమానాలు విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమేనేజర్ ఆంజనేయులు, శానిటరీ ఇన్స్పెక్టర్ రమేశ్, సిబ్బంది శ్రవణ్, మనీషా, సికిందర్, దశరథ్, మహమూద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : చేవెళ్ల ఆర్డిఓ కె పార్థసింహారెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 11)గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని చేవెళ్ల ఆర్డిఓ కే పార్థసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేవెళ్ల ఆర్డిఓ షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణ నిరంతరాయంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న నర్సరీ పనులు, ఇంకుడు గుంతలు, ఇందిరమ్మండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ తహసిల్దార్ ఎండి అన్వర్, ఎంపీడీవో అపర్ణ, ఎంపీఓ నాసరయ్య, గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు, ఉప సర్పంచ్ నేరట్ల సావిత్రి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చౌదరి గూడెంలో వాటర్ ట్యాంకుల శుభ్రం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:11): మండల కేంద్రం లో నీ వాటర్ ట్యాంకుల ను శుభ్ర పారిచామని సర్పంచ్ శ్వేత చంద్రబాబు తెలిపారు. అలాగే గ్రామంలో వివిధ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి నట్టు సర్పంచ్ శ్వేత చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఉపసర్పంచ్ హాజరు అలి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం సభ్యులను సన్మానించిన మాజీ కౌన్సిలర్ కె.ఉషారాణి



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 11) అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా బుధవారం సూర్య, లక్ష్మి పొదుపు సంఘం సభ్యులను నార్సింగి మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ప్రతినెల 11వ తేదీన డ్వాక్రా గ్రూప్ తన నివాసంలో జరుపుకుంటున్నామని. తాను కూడా ఈ సంఘంలోని ఒక సభ్యురాలు అని అన్నారు. వీరందరితో దశాబ్దాల అనుబంధం తనకు ఉన్నదని గుర్తు చేసుకున్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమ గ్రూప్ సభ్యులందరికీ శాలువాలతో సత్కరించుకోవడం సంతోషంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధోశక్తికి పదును

## శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 11): విద్యార్థుల మేధోశక్తికి పదును పెడితే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ ఉస్కేమూరి నిరంజన్ అన్నారు.జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలను స్కూల్ చైర్మన్ నిరంజన్, కరెస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష బాలకృష్ణ, ప్రిన్సిపల్ వి స్వప్న, అకాడమిక్ డీన్ ఏ కృష్ణారెడ్డి, స్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కని ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు కొత్త ఆలోచనలకు రూపునిస్తూ, సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రాజెక్టులను తయారుచేసి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణ పొందారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ. విద్యార్థులు తమ ఆలోచనలను ప్రయోగాలుగా మార్చి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు శాస్త్ర, పరిశోధకులుగా ఎదిగేందుకు దోహద పడతాయన్నారు. తాము తయారుచేసిన ప్రాజెక్టులను ఇతరులకు వివరించడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని మోడల్స్ రూపంలో సృజనాత్మకంగా ప్రదర్శించారని, సైన్స్, పర్యావరణం సామాజిక అంశాలకు సంబంధించిన పలు వినూత్న నమూనాలను విద్యార్థులు ప్రదర్శించగా, సందర్శకులు వాటిని ఆసక్తిగా వీక్షించి ప్రశంసలు కురిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, సందర్శకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తా

## ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన జానకిరామ్ రెడ్డి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 11) : శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానకి రామ్రెడ్డి అన్నారు. తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో మొట్ట మొదటి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్గా వి జానకి రామ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జానకి రామ్రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయవచ్చని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు పేకాట, గుట్కా, గంజాయి, అక్రమ బెల్ట్ షాపులు పై ఉక్కు పాదం మోపనున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

# పల్లె, పట్టణాల్లో అభివృద్ధే తమ ధ్యేయం..



మొదటిపేజీ తరువాయి...

ప్రజా ప్రతినిధులకు సూచించారు.

**ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే అపూర్వ స్వాగతం...**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లికి బక్కని స్వాగతం పలికారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో నిరంతరం కృషి చేస్తున్న వీర్లపల్లిని ప్రత్యేకంగా అభినంధించారు.

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి సత్కారం...

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగ సత్కరించారు. గ్రామంలో పలువురి ఇందిరమ్మ ఇండ్ల ప్రవేశ పూజా కార్యక్రమాలకు హజరై దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసిందని ఎప్పటికి ప్రభుత్వ సహాయాన్ని విస్మరించబోమని, ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంలు టేకులపల్లి శ్రీనివాస్, సరళవిజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు నరేందర్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

**సర్పంచ్ దివ్య శంకర్ నాయక్**



నూతన బోరు వేయిస్తున్న సర్పంచ్ దివ్య శంకర్ నాయక్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 11):**గిరిజన తండాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో తాగునీటి సమస్య అధికంగా ఉందని గమనించి వేసవి సమీపించడంతో మరింత ఇబ్బంది కలగకుండా నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. తండాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవ్ సింగ్,ఉప సర్పంచ్ మహేష్, వర్డ్ మెంబర్ ప్రమీల, సీతారాం, దశరథ్, రాందాస్, శంకర్, వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు... ప్రజలకు చేరేలా... గ్రామ పాలన

# అధికారులు.. సర్పంచులు చూసుకోవాలి





మొదటిపేజీ తరువాయి...

ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయం కలిగి పని చేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గౌత పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు గా మారి విద్యార్థులకు గణితం బోధించి, విద్యార్థుల చే చదివించారు. ఈ సందర్బంగా కిచెన్ ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. చెంగోల్ గ్రామ పంచాయతీ పరిది లో మురికి కాలువ లను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామం లో చెత్త సేకరణ జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాది కారి రేణుకా దేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఆర్డిఓ అనిత, తహసీల్దార్ తారా సింగ్, ఎం పి డి ఓ విశ్వ ప్రసాద్, డి ఎల్ పి ఓ ప్రవీణ్ కుమార్, ఎం పి ఓ వినయ్, పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి, సర్పంచ్ లు గౌతపూర్ సృజనమహేష్ , నర్సమ్మ, గౌతపూర్ ఉపసర్పంచ్ ఇంద్రజ, తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్ని నాగప్పసంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కళలకు గుర్తింపు కల్పించాలి





మొదటిపేజీ తరువాయి...

తెలుసుకున్నారు. కూచిపూడి, గిటార్, కీబోర్డ్, పెయింటింగ్ వంటి విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. స్కూల్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, సర్టిఫికేట్ కోర్సులు ఎలా నిర్వహిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రూపొందించిన పెయింటింగ్స్‌ను పరిశీలించిన కలెక్టర్, ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి అందులో వాటిని ఉంచితే ఆసక్తి గల వారు ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. సంగీత వాయిద్యాలు నేర్చుకున్న విద్యార్థులను ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, అవసరాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఫుట్‌బాల్, చెస్, వాలీబాల్ వంటి క్రీడా సామగ్రితో పాటు ఆర్ట్స్‌కు అవసరమైన పరికరాలు అందించాలని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ అవసరమైన సదుపాయాలను తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ యాజమాన్యం అవసరమైన వస్తువులు, విద్యార్థులు కోరిన క్రీడా సామగ్రి వివరాలతో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ వంట సామగ్రి ఎక్స్‌పైరీ తేదీలను పరిశీలించి గడువు ముగిసేలోపు వినియోగించాలని, నాణ్యత గల వస్తువులనే ఉపయోగించాలని సూచించారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..

**సర్పంచ్ రవీందర్ నాయక్**



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 11):** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తాండ (ఏ) గ్రామపంచాయతీలో హరిచంద్ర నాయక్ తాండ లో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వస్తే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్క సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టోప్య నాయక్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్స్ పంపిణీ





**కీసర,మేజర్ న్యూస్, (మార్చి 11):**పదవ తరగతి విద్యార్థులకు స్వచ్ఛంద్ధంగా మెడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి బెలిదే రమేష్ గుప్త- వసంత అందజేశారు. పది పరీక్షలు విద్యార్థులకు తొలి మెట్టని జాగ్రత్తగా వ్రాయాలని సూచించారు. కీసర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ యేడు నూరుశాతం ఉతీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కీసర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఫలించిన విద్యాల పాఠశాల విద్యార్థుల ఆందోళన...

▶▶ పాఠశాలను విజిట్ చేసిన విద్యాశాఖ డైరెక్టర్ నవీన్‌నికోలస్... ▶▶ జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి విచారణ..

▶▶ విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎం రవి సస్పెండ్... ▶▶ విచారణలో వెలుగు చూసిన మరో ఉపాధ్యాయుడి కీచక వ్యవహారం..



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్(మార్చి11): విద్యాల జిల్లా పరిషత్ హెచ్‌ఎం రవి నిర్లక్ష్యం ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసిన ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ స్పందించింది. విద్యార్థుల ఆంధోళనతో కదిలిన విద్యాశాఖ అధికార యంత్రాంగం బుధవారం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టింది. విద్యాశాఖ డైరెక్టర్ అండ్ కమిషనర్ నవీన్‌నికోలస్ జిల్లా విద్యాధికారి సుశీంధర్‌రావు, మండల విద్యాశాఖ అధికారి మనోహర్‌తో కలిసి చేపట్టిన విచారనలో అనేక అంశాలు వెలుగు చూశాయి. హెచ్‌ఎం విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారని, తల్లిదండ్రులతో అమర్యాధగా వ్యవహరించేవారనే పలు అంశాలు విచారణలో వెలుగు చూశాయి. అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయుడు బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు విద్యార్థులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అధికారులు ఉపాధ్యాయుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు కీచకుడిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

హెచ్‌ఎం రవి సస్పెండ్...

హెచ్‌ఎం రవిని సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, విద్యార్థుల భవిష్యత్తును అందకారంలోకి నెట్టే వ్యవహారాలను విద్యార్థులు చేసిన ఫిర్యాదులకు విద్యాశాఖ స్పందించి హెచ్‌ఎం రవిని బుధవారం సస్పెండ్ చేసింది. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృత జ్ఞతలు తెలిపారు. తమకు వెంటనే మరో ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఉపాధ్యాయున్ని కేటాయించాలని, అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయున్ని కూడా రిక్రూట్ చేయాలని కోరారు. అధికారులు ఎంఈఓ మనోహర్‌కు వెంటనే సిబ్బందిని కేటాయించే అంశంపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈవిషయంపై ఎంఈఓ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# గ్రామాభివృద్ధిలో గ్రామస్థులంతా భాగస్వాములు కావాలి

– అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి –బోరుబావి ఏర్పాటు చేయించాలని ఆర్డీవోకు వినతి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి11)ః గ్రామాభివృద్ధిలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి రోడ్లన్ని శుభ్రపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 99రోజుల ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గ్రామస్తులంతా ప్రజాపాలన కార్యక్రమంలో భాగస్వాములై గ్రామాభివృద్ధికి సహకారం అందించాలన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్‌బాబు తదితరులు ఉన్నారు.

బోరుబావి ఏర్పాటు చేయించాలని ఆర్డీవోకు వినతి

నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో గ్రామపంచాయతీ బోరుబావి తొలగిపోతుందని, కొత్త బోరుబావి ఏర్పాటు చేయించాలని బుధవారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉపసర్పంచ్ వెంకటేష్‌బాబు చేవెళ్ల ఆర్డీవో కె.పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. బోరుబావి పోవడం వల్ల వేసవిలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రవీణ్‌గౌడ్, నాయకులు చాకలి సుధాకర్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి

▶▶ నియోజకవకర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ▶▶ కందుకూరు మండల ఐఎన్‌టీయుసీ అధ్యక్షుడు గాదే కుమార్ కు నియామకపత్రం అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 11): కార్మికులు సమస్యలపై పోరాటం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే కుమార్‌కు బుధవారం కెఎల్‌ఆర్ కార్యాలయంలో నియోజవర్గం అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో కేఎల్‌ఆర్ నియామకపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక అభివృద్దితో పాటు, కర్షకుల బాగోగుల చూసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. కేంద్రం రూపొందించిన కొత్త కార్మిక చట్టాలతో కార్మికులు భద్రత, ప్రాణ,ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, ప్రచారకమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, రాణప్రతాప్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌బేగ్, ఎగ్గిడి కృష్ణ, వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ మజీద్‌కి శుభాకాంక్షలు తెలిపిన రామక్రిష్ణారెడ్డి



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 11)ః మణికొండ జలమండలిలో నూతనంగా మేనేజర్ గా భాద్యతలు స్వీకరించిన మజీద్‌ని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, గంగాదర్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్ష రికవరి చర్యలను మానుకోవాలి



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 11)ః అధికారులు ఏకపక్ష రికవరి చర్యలను మానుకొవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ఉపాధ్యక్షులు అందెలక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం మానవ హక్కుల రక్షణ చట్టం, 1993లోని సెక్షన్ 12 కింద తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో పిర్యాదు దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డివిజన్ 18 వారు ముందస్తు నోటీసు, విచారణ, పారదర్శక మీటర్ ధృవీకరణ, బిల్లింగ్ రికార్డులు లేకుండా దాదాపు 5 సంవత్సరాల కాలానికి నీటిబిల్లు కట్టాలన్న డిమాండ్లను మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ నివాసితులకు జారీ చేసినట్లు, 2019కి ముందు గ్రామ పంచాయితీ బల్క్ సరఫరా వ్యవస్థ కింద మంజూరు చేయబడ్డాయి. అనేక సంవత్సరాలుగా నివాసితులకు సాధారణ నెలవారి బిల్లులు జారి చేయకుండా అక్టోబర్ 2025లో అకస్మాత్తుగా 5 సంవత్సరాల బిల్లు వెంటనే చెల్లించాలని ప్రజలపై అధికారులు వత్తిడి చేస్తున్నారని, లేకపోతే నీటి సరఫరా బంద్ చేస్తామని బెదిరిస్తున్నారు. అనంతరం కమిషన్ ముందు మాట్లాడుతూ రిక వరి చర్యల నుండి ప్రజలకు ఉపశ మనం కల్పించాలని కొరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి... వెంకిర్యాల సర్పంచ్ భర్త మృతి



కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 11): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కొందుర్గు మండల పరిధిలోని వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ భర్త జంగయ్య మంగళవారం మృతి చెందగా, బుధవారం వెంకిర్యాలలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు బుధవారం ఉదయం వెంకిర్యాలలో జంగయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. జంగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని అన్నారు. కుటుంబ సభ్యులను పరమార్శించారు. జంగయ్య అల్లుడు, కాంగ్రెస్ యువ నాయకుడు కెకె కృష్ణను పరమార్శించారు. కొందుర్గు మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, తం ౦ ˇళ్లపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణలు కూడా జంగయ్య పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించారు.



## విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఏఈకి వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి11)ః చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధం గ్రామమైన జాలగూడలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు బుధవారం విద్యుత్ ఏఈకి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ వైర్లు, స్తంభాలు ఒరిగిపోయాయని, కరెంట్ ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, గ్రామస్తులు కరెంట్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామస్తులు ఇబ్బందులను గుర్తించి విద్యుత్ సమస్య పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరారు.

## గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**సర్పంచ్ రుక్కీ బాయి**



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 11):** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ రుక్కీ బాయి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంనగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. అనంతరం పాఠశాలల్లోని పరిసరాల పరిశుభ్రతతో పాటు ఇతర పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజనీ, పంచాయతీ కార్యదర్శి వరుణ్, వార్డు సభ్యులు జయమ్మ, కిష్టమ్మ, హనుమంత్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశ వర్కర్ పద్మమ్మ, స్థానిక నాయకులు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

- మేడ్చల్ జిల్లా బిఎస్పి నాయకులు గ్యార గోవర్ధన్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 11):** ఈనెల 15న జరిగే బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా బిఎస్పి నాయకులు గ్యార గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పోచారం డివిజన్ చౌదరిగుడ వెంకటాద్రి టౌన్ షిప్ లో గోడ పత్రికను ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. మాన్యవర్ కాన్షీరాం 92వ జయంతి పురస్కరించుకొని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ నేతృత్వంలో బడంగ్పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో జరిగే ఈ సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున తరలిరావాలని గ్యార గోవర్ధన్ కోరారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- కేసు నమోదు
- ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి-11):** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పెద్దేముల్ పోలీసులు బుదవారం తెల్ల వారు జామున పట్టుకున్నారు. ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు పెద్దేముల్ మండల రుక్మాపూర్‌లో ఉదయం 7గంటల సమయంలో పోలీస్ పికెటింగ్ ఉండగా ట్రాక్టర్ నెంబర్ టీఎస్- 15, యుసీ- 8250 గత ట్రాక్టర్‌లో ఇసుక లోడ్‌ను గమనించి దానికి గల అనుమతి పత్రాలు అడుగగా ఉలాంటి అనుమతి లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కుర్వ కిరణ్‌కుమార్ తెలుగప అట్టి ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకోని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తే తమకు పిర్యాదు చేయాలని కోరారు. ఏలాంటి వారైన ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

# భూగర్భ జలాల పరిరక్షణతోనే భవిష్యత్తు భద్రం

- ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణంతో జల వనరుల పెంపు సాధ్యం
- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



భూగర్భ జలాల సంరక్షణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అక్విఫర్ మేనేజ్‌మెంట్, భూగర్భ జల గణన నివేదికలను విడుదల చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మరియు అధికారులు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11):** భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర మరియు సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాల సంరక్షణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి శాస్త్రవేత్తలు చేపడుతున్న పరిశోధనల ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి ప్రజలకు అవగాహన కల్పించడం అవసరమని తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఆ దిశగా కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి నదీజలాలను వినియోగించినట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవడానికి ఇంకుడు గుంతలు, నీటి కుంటలు వంటి నిర్మాణాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, శిక్షణలో తెలుసుకున్న అంశాలను సద్వినియోగం చేసుకుని జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీజీడబ్ల్యూబీ శాస్త్రవేత్త డాక్టర్ పండిట్ మధునూర్ మాట్లాడుతూ భూగర్భ జలాలను సాంకేతికంగా ఎలా సంరక్షించుకోవాలి, వాటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చుని



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, శాస్త్రవేత్తలు

అన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుధీర్ బాబు భూగర్భ జలాల ప్రాముఖ్యత, వాటి పరిరక్షణపై ఉదాహరణలతో వివరించారు. జిల్లా భూగర్భ జల అధికారి ఎం. హరీష్ బాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మేడ్చల్ జిల్లాలోని భూగర్భ జలాల పరిస్థితులను తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జల మండలి మరియు జిల్లా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన అక్విఫర్ మేనేజ్‌మెంట్ మరియు భూగర్భ జల గణన నివేదికలను అతిథులు విడుదల చేశారు. కార్యక్రమంలో సీజీడబ్ల్యూబీ శాస్త్రవేత్తలు మాధవ్, యాదయ్య, రాంబాబు, అమన్ జైన్, భూగర్భ జల శాఖ అధికారులు సత్యనారాయణ, వంశీకృష్ణ, కార్తీక ప్రియ, కమల కుమారి, కార్తీక్, రాకేష్, పవన్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు మరియు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మెను ప్రకారం భోజనం పెట్టాలి
- జైరాంతండా సర్పంచ్ సురేష్‌నాయక్

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి-11):** విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు మంచి భోజనం అందించాలని పెద్దేముల్ మండల జైరాంతండా (ఇందూరు) గ్రామ సర్పంచ్ సురేష్‌నాయక్ అన్నారు. బుమవారం జైరాంతండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎంత మంది విద్యార్థులు హజరయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖను అడిగి తెలసుకున్నారు. ప్రతి నిత్యం పూర్తి స్థాయిల్లో విద్యార్థులు బడులకు వచ్చేల చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ మెను ప్రారంభం భోజనం పెట్టాలన్నారు. ఎండాకాలంను దృష్టిలో ఉంచుకోని విద్యార్థులకు తాగునీటి సమస్య రాకుండా చుడాలన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రైవేట్ పాఠశాలకు వెళ్ల కుండా ప్రభుత్వ బడులకు వచ్చేల చుడాలని ఉపాద్యాయులను కోరారు. ప్రైవేట్



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న సర్పంచ్ సురేష్‌నాయక్

పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురె డ్డి ప్రభుత్వ పాఠశాలల్లో కూడ అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో విద్యాభోదనకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చే యాలన్నారు. అవసరం అయితే పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రేఖ, ఉపాద్యాయులు విజయకుమార్, అంగన్‌వాడీ చీటర్ జ్యోతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 11):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ ఎస్సై జీ.వీ.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తారని తెలిపారు. రాబోయే వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కరాటే, వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డి.వీ.నరేశ్‌రాజ్‌లు ఎస్సై చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్‌లు, పరీక్షా ప్యాడ్‌లు, బహుమతులు అందించారు. ఈ కార్యమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనికేతన్ పాఠశాల వార్షికోత్సవం

▶▶ ఆకట్టుకున్న విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు

▶▶ నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం కరస్పాండెంట్ మట్ట శేఖర్ గౌడ్












కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 11): మండలంలోని కొత్తగూడ పరిధిలోని శ్రీనికేతన్ హైస్కూల్ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల పౌండర్ మట్ట మల్లయ్య గౌడ్, కరప్పాండెంట్ శేఖర్, ప్రిన్సిపల్ శారద,వైస్ ప్రెసిడెంట్ మట్ట శ్రీనివాస్‌లు పాల్గొని జ్యోతి ప్రజలన చేశారు.చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రేక్షలను అలరించారు. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభ తల్లిదండ్రులను, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈసందర్భంగా మట్ట శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు నాణ్యమైన విద్యను అందించమే లక్ష్యంగా శ్రీనికేతన్ విద్యా సంస్థను నెలకొల్పామని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహద పడుతాయని తెలిపారు. నృత్యాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి11): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిరుపేదల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : కౌన్సిలర్ సంతోషి చందులాల్



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి11):నిరుపేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కౌన్సిలర్ సంతోషి చందులాల్ అన్నారు. బుధవారం 18వార్డులో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సంధ ర్భంగా కౌన్సిలర్ సంతోషిచందులాల్ మాట్లాడుతూ వార్డులో 12మందికి ఇండ్ల పట్టాలను అందించినట్లు తెలపారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తామని, వార్డులో మౌళిక వసతులను ఎర్పాటు చేయడంతో పాటు ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చే యబోమని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.


## రంజాన్ మాసంలో దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతానికి కలుషిత నీరు సరఫరా పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు శేఖర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 11 ) రంజాన్ మాసంలో కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో జలమండలి అధికారులు కలుషిత నీరు సరఫరా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో ముస్లిం జనాభా అధికంగా ఉంటుందన్నారు. వారంతా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉంటారని వారికి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయవలసి ఉండగా. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు సరఫరా అవుతుందని మండిపడ్డారు. హిమాయత్ సాగర్ నీటిని శుద్ధి చేసే యంత్రాలు పనిచేయకపోవడం వలన ఈ సమస్య తలెత్తిందన్నారు. కలుషిత నీరు సరఫరా అవుతుందని స్థానికులు పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేరని అసహనం వ్యక్తం చేశారు. యంత్రాలు పనిచేస్తున్నాయా లేవా అని సరి చూసుకునే తీరిక జలమండలి అధికారులకు లేకపోవడం దారుణమని అన్నారు. హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని హిమాయత్ సాగర్ లోని మంచి నీటిని శుద్ధి చేసే యంత్రాల కు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు శుద్ధమైన మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామాభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేయాలి

★కెఎల్‌ఆర్‌ను కలిసిన నేదునూరు కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 11): గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్‌ఆర్‌ను కాంగ్రెస్ నాయకులు కోరారు. బుధవారం కెఎల్ఆర్ కార్యాలయంలో మాజీ ఉపసర్పంచ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎండి అఫ్జల్‌బేగ్,వార్డు సభ్యులు వరికుప్పల బాబు నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా గ్రామంలో 15 మంది ఇందిరమ్మ ఇండ్ల, లబ్దిదారులు ఎల్-3లో ఉండి ఇబ్బంది పడుతున్నారని, వారిని ఎల్-1 లోకి మార్చి లబ్దిదారులకు బిల్లులు వచ్చే విధంగా చేయాలని కోరారు. నేదునూరు, మాన్యగూడలలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలకు నిధులు మంజూరుకు ప్రభుత్వాని ప్రతిపాధించాలని కోరారు.ఆయన వెంటనే స్పందించి హౌజింగ్ ఎండి గౌతమ్‌తో పోన్‌లో మాట్లాడి సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షడు సౌడపు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు సురేష్,సీనియర్ నాయకులు అంకగల్ల దర్శన్, కె.మహేష్, శ్రీను,పాండు, శ్రీరాములు,ప్రకాష్, శివ,నర్సింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో రికార్డ్ తొలగించకపోతే దాడి చేస్తారా

★గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని రాష్ట్ర బిజెపి నాయకుడు గణపతి చించోలే ఆరోపణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 10): వీడియో రికార్డు తొలగించలేదని, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తనపై, తన ఇంటిపై దాడి చేయడానికి ప్రయత్నించారని రాష్ట్ర బిజెపి నాయకులు గణపతి చెంచోలే ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. వారం రోజుల క్రితం జరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ జన్మోత్సవం రోజున కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటి ముందు ఉన్న జెండాలను కొంతమంది కావాలనే తొలగించారని అన్నారు. జెండాలు తొలగించే దృశ్యాలు వీడియో కెమెరాలో రికార్డు అయ్యిందని, ఆ వీడియో డిలీట్ చేయాలని తనకు ఫోన్ ద్వారా పలుసార్లు బెదిరించారని పేర్కొన్నారు.అది కుదరకపోగా మంగళవారం రాత్రి తన ఇంటిపై దాడి చేసి, ఇంటి ముందు ఉన్న గేటును పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై పహాడీ షరీఫ్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చానని, పోలీసులు సమయానికి రావడంతో ఆ వ్యక్తులు పారిపోయారని అన్నారు. తనపై కావాలనే కొంతమంది దాడి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, రాజకీయంగా తనను ఎదగనివ్వకుండా అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దాడులకు భయపడే వ్యక్తిని కాదని, తనపై దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సకాలంలో స్పందించిన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 11): కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద శిభిరం ఏర్పాటు చేశారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల మెడికల్ అధికారి హుమేరా సుల్తానా ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యుల ద్వారా చికిత్స శిభిరాన్ని ఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సరికొండ పాండులు కలిసి ప్రారంభించారు. ఇట్టి శిభిరంలో 250 మంది రోగులకు వైద్యులు చికిత్స నిర్వహించి మందుల పంపణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,సీహెవో రఫిక్,డీపీఎంవో సుదర్శన్,హెచ్ఈవో శ్రీనివాస్,చంద్రశేఖర్ ,సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు, ఆశాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

▸▸ మూడు కేంద్రాలల్లో 568 మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు ▸▸ ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16వరకు పరీక్షలు ▸▸ పరీక్ష కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి ▸▸ మండల విద్యాధికారి నర్సింగ్ రావు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి-11):** ఈ నెల 14నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు తెలియచేశారు. బుధవారం మండల కేంద్రంలోని వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యో వరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుల్లో ఉంటుందన్నారు. మండలంలోని మారేపల్లి, కందనెల్లి, తట్టెపల్లి, పెద్దేముల్ (బాలుర), పెద్దేముల్ (బాలికల), మంబాపూర్, ఇందూరు , మారేపల్లి కేజీబీఎస్, గోట్లపల్లి మాడల్ స్కూల్, ఇందూరు ఉర్దుమీడియం అడ్కిచెర్ల , యంజేపీ మంబాపూర్ పాఠశాలల నుండి 568 మంది విద్యార్థిణి, విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు.పరీక్షలు సీసీ కె మెరాల నిఘులో జరుగుతాయన్నారు.ఇప్పటికే పరీక్ష కేంద్రాలల్లో సరిపడ్డ ఫర్నీచర్,తాగునీరు, వాష్‌రూమ్‌లు కనీస మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాతంగా పరీక్షలు రాయలని సూచించారు. ఉదయం 8.30 నిమిషాలకే పరీక్ష కేంద్రాలకు ఓత్తిడి కాకుండా చేరుకోవాలన్నారు.గత సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్, ఎలక్ట్రానికల్ పరికరాలు నిషేదించడం జరిగిందన్నారు.పరీక్ష విధులకు హజరయ్యో సిబ్బంది కూడ ఈ ఆదేశాలు వర్తింపకలుగుతా యన్నారు.ప్రతి ఒక్కరు జాగ్రతగ పాటించాలని కోరారు.


పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం


ఎంఈఓ నర్సింగ్ రావు

**మూడు సెంటర్‌లు ఏర్పాటు ...**

పెద్దేముల్ మండలంలో 568 మంది విద్యార్థులకు మూడు పరీక్ష సెంటర్‌లు ప్రభుతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలల్లో 200 మంది విద్యార్థులు, జడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలల్లో - 188 మంది ,మంబాపూర్ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలల్లో 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. ఛీఫ్ సూపర్‌డెంట్‌లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్‌ల సమక్ష్యంలో పది పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను కూడ మూయించడం జరుగుతుందన్నారు. నిబంధనలకు ఎవరైన ఉల్లంగిస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఏలాంటి భయందోళనకు గురికాకుండా నిర్భయంగా పరీక్షలు రాసుకోవాలని కోరారు.ప్రభుత్వం ఈ సారి విద్యార్థులకు చదువుకునేందుకు ఎక్కువ సమయం కల్పించిందని , దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోని పరీక్షలు రాయాలన్నారు.

# భూవివాదంలో వృద్దుడికి గాయాలు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః** దౌర్జన్యంగా మా భూమిలో కొండాపూర్‌కుర్దు గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తున్నారని కెరెల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల ప్రసాద్ ఆవేధన వ్యక్తం చేశారు. కొండాపూకుర్దు సర్వే నెంః 62లో తమకు 4 ఎకరాల భూమి ఉందని అందులో పంచాయతీ భవనం నిర్మాణానికి మా భూమిని ఆక్రమిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ధారూర్ ఎంఆర్‌ఓ కూడా తమకు న్యాయం చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. తమ భూమి కొలత కొసం సర్వే చేసేందుకు ఆన్‌లైన్లో ధరఖాస్తు కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయం తము కోర్టుకు కూడా వెళ్లడం జరిగిందని కోర్టు ఆదేశాలను ఎంఆర్‌ఓ, కొండాపూర్ కుర్దు గ్రామస్తులు లెక్కచేయడం లేదని అన్నారు. తమ భూమిలో ఎందుకు నిర్మాణం కొనసాగిస్తున్నారని ప్రశ్నించడంతో తన తండ్రి పిచ్చకుంట్ల వెంకటయ్యపై కొందరు కొండాపూర్ గ్రామస్తులు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో



వెంకటయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. చికిత్స కోసం వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో కొండాపూర్ గ్రామంలోని శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డిలు తమను కులం పేరుతో కూడా దూషించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గత నెల రోజుల నుండి వీరు తమ కుటుంబ సభ్యులను బయబ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా తమ తల్లిదండ్రులపై ధాడి చేసేందుకు కుట్ర చేశారని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పరీక్షల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

▸▸ దేవరయాంజాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

**షామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 11)ః** గ్రేటర్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, సామాజిక సేవకుడు బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను శ్రద్ధగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత పది సంవత్సరాలుగా బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి తమ తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, జ్యామెట్రీ సెట్స్ పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులను ప్రతి


దేవరయాంజాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న అతిథులు

సంవత్సరం ప్రోత్సహిస్తూ సహాయం చేస్తున్నందుకు పాఠశాల యాజమాన్యం బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపింది. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ నాయక్, రమేశ్ చంద్ర, శ్రీనివాస్, శశిరేఖ, హేమలత, మంజులత, నిర్మల, జ్యోతి, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ముజాహిద్ పూర్ భూ సమస్యలు పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 11):** ఎన్నో సంవత్సరాల (తరాల) ఇనాం భూములు ధరణి తప్పిదం వలన ఆర్‌ఎస్‌ఆర్ పెరగడంతో పట్టాలు కానీ భూములను వెంటనే పట్టాలు చేయాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరిని కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన దళిత రైతులు కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్, ముజాహిద్ పూర్ సర్పంచ్ దేశ్ ముఖ్ చంద్ర భూపాల్ రావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేసి తమ గోడును వినిపించారు. వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి వారం రోజుల్లో పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు భీమ్ భాస్కర్, కారోబార్ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు అంబాదాస్, కాకి శివ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు సభ్యులకు నెలకు రూ. 10,000 పారితోషకం ఇవ్వాలి

▸▸ కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల్, మేజర్ న్యూస్ (మార్చ్ 11)ః** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు వార్డు సభ్యులతో కలిసి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచిన వార్డు సభ్యులకు ప్రభుత్వం పారితోషకం ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. గ్రామ స్థాయిలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వార్డు మెంబర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వార్డు సభ్యులకు ప్రతి నెల రూ.10,000 పారితోషకం ఇవ్వాలని,పదవి ముగిసిన తర్వాత పెన్షన్ కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాములు, శోభరాణి, అశ్విని, అంజిలప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి:ఉపసర్పంచ్ ఆరిఫ్



**పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 11)ః** మహిళలు, మహిళా సంఘాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉప సర్పంచ్ ఆరిఫ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మంచన్పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన మహిళా సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా శక్తి కుటుంబానికి అండ అని అన్నారు. మహిళలు చిన్నచిన్న పొదుపులు చేసి పిల్లల భవిష్యత్తుకు కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బీమా పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సిసి ఆశం మహిళా సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి కార్యదర్శి విజయలక్ష్మి కోశాధికారి సునీత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోదరభావంతో పండుగలు జరుపుకోవాలి

## ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25)ః సోదరభావంతో పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బుధవారం చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందన్నారు. పండుగలు కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. హిందు, ముస్లిం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, సుచితబల్వంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, బక్కారెడ్డి మాధవియాదిరెడ్డి, కృష్ణానాయక్, ముడిమ్యాల సోసైటి మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సున్నపు వసంతం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మద్దెల జంగయ్య, మైనార్టీ నాయకులు బాసిత్, రాజ్ మహ్మద్, నజీర్, ఫరూక్, మోసిన్, ఖాజా పాషా, సత్తార్ అలీ, ఖదీర్,లియాకత్, ఖాదర్ పాషా తదితరులు ఉన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్టు

**▶▶ మూడు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**▶▶ వివరాలు వెల్లడించిన శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 11): ఆలయాలలో దొంగతనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు దొంగతనాలు చేసిన ఇద్దరు నిందితులనుపహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మూడు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, 70 వేల నగదు స్వాదినం చేసుకొని రిమాండ్ కు తరలించారు. బుధవారం పహాడి షరీఫ్ పోలీసుస్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ్ రెడ్డి తో కలసి మాట్లాడుతూ. గత సంవత్సరం డిసెంబర్ లో శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హుండీ దొంగతనం చేయడంతో ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే వ్యక్తి 5 ఈ నెల 4న రంగనాయకుల కాలానికి చెందిన దాసరి శరత్ బాబు, తన ఇంటి ముందు ఈ నేల 2న తన ఆటో పార్క్ చేసి ఇంట్లో పడుకోగా, ఉదయం ఇంటి ముందు ఉన్న ఆటో దొంగతనం కావడంతో ఎంత వెతికిన, ఆచూకీ లభించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు, పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తుండగా ఓ ఆటోలో ఇద్దరు వ్యక్తులు వెళుతుండగా అనుమానంతో మైలార్ దేవ్ పల్లి, లక్ష్మి గూడా కు చెందిన ఆటో డ్రైవర్ సల్లంగుల శ్రీకాంత్, మరో మైనర్ ను అదుపులోకి తీసుకోని విచారించగ నేరం అంగీకరించడంతో పాటు పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో రెండు ఆటోలు, ఓ పల్సర్ బైక్, హీరో స్పలెండర్, వాహనంతో పాటు మైలార్ దేవ్ పల్లి లో తస్కరించిన ద్విచక్ర వాహనం, గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలంలో వాహనాల తనిఖీలో పట్టు బడింది, మహబూబ్ నగర్ క్లాక్ టవర్ వద్ద యాక్టీవ, తస్కరించాడు.గత డిసెంబర్ నెలలో శ్రీరామ్ కాలనిలోని హనుమాన్ దేవాలయంలో హుండీ పగలగొట్టి 70వేలు తస్కరించానని అంగీకరించడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వాహనాలు స్వాదినం చేసుకొని, రిమాండ్ కు తరలించారు. కేసును చేదించిన ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి, ఎస్ ఈ వెంకటేశ్వర్ల కు రివార్డ్ లు అందజేస్తామన్నారు.




# నేడు సర్పంచ్‌లకు, కౌన్సిలర్లకు శిక్షణా కార్యక్రమం

**★ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11)ః 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు నేడు కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు. సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఏదులాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 11): ఎదులాబాద్ డివిజన్ లోని కృష్ణమూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్ ఆర్ట్స్ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నేర్పించే గిటార్, తబ్లా, డోలక్, డ్యాన్స్, పేయింటింగ్ షూటింగ్ వంటి అంశాలల్లో విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో క్రమశిక్షణతో నైపుణ్యత సాధించాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. మెను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ రాము, వైస్ ప్రిన్సిపాల్ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సాధికారతకు అవగాహన కీలకం

**★ మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః ఘన్‌పూర్‌లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ ఆవరణలోని ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జయంతి రెడ్డి, సీనియర్ గైనకాలజిస్టు మరియు ది ఆబ్స్టెట్రిక్స్ – గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షురాలు హాజరుకాగా, డా. పి.ఎస్. రెడ్డి, వ్యవస్థాపకులు, షేర్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం సాంప్రదాయ జ్యోతి ప్రజ్వళనతో ప్రారంభమైంది. అనంతరం డా. బి. కల్పన, ప్రొఫెసర్ మరియు హెడ్, ఆబ్స్టెట్రిక్స్ – గైనకాలజి విభాగం, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్వాగతం పలికారు. అధ్యక్షత వహించిన డా. పి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించి లింగ సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు ఈ దినోత్సవం ముఖ్యమైనదని తెలిపారు. మహిళల హక్కులను చాటిచెప్పడం, వారిపై వివక్షను తొలగించడం, సాధికారతను పెంపొందించడం, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గౌరవించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో ఈ దినోత్సవం ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, ముఖ్యంగా వైద్య రంగంలో వారి పాత్ర రోజురోజుకు పెరుగుతోందన్నారు. ఎంతో కష్టపడి ఈ రంగంలో ప్రవేశిస్తున్న మహిళలు తమ ప్రతిభతో రాణించాలని సూచించారు. ముఖ్య అతిథి డా. జయంతి రెడ్డి మాట్లాడుతూ గతంతో పోలిస్తే నేటి మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని తెలిపారు. పురుషులతో సమానంగా పోటీ పడుతూ మహిళలు వివిధ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ మంచి పేరు సంపాదిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్ (ఎంఐఎంఎస్), డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ (ఎంఐఎంఎస్), డా. సి. గీత, మెడికల్ డైరెక్టర్, మెడిసిటీ హాస్పిటల్స్ ఘన్‌పూర్, డా. కిరణ్మయి, హెడ్, మైక్రోబయాలజీ విభాగం, డా. దీపిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. కృతి, సీనియర్ రెసిడెంట్, డా. మృణాళిక, పీజీ విద్యార్థిని తదితరులతో పాటు పలువురు పీజీ, ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృత్యుకుహరాల్లా మ్యాన్‌హోల్స్

- మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో వాహనదారుల అవస్థలు


5వ వార్డు గుంతగా ఉన్న మ్యాన్ హోల్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 11):** మూడుచింతలపల్లి పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనుల పేరిట నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం ప్రజల పాలిట శాపంగా మారింది. ప్రధాన రహదారులతో పాటు వార్డుల్లోని అంతర్గత రోడ్లపై ఉన్న మ్యాన్‌హోల్స్ సరైన నిర్వహణ లేక ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో భాగంగా నిర్మించిన మ్యాన్‌హోల్స్ రోడ్డు మట్టానికి సమాంతరంగా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. రోడ్డు కంటే మ్యాన్‌హోల్ మూతలు దిగువకు ఉండటంతో అక్కడ లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వేగంగా వచ్చే వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ గుంతలను గమనించలేక అదుపుతప్పి పడిపోతున్నారు. రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పురపాలక సంఘం కార్యాలయం సమీపంలోనే మ్యాన్‌హోల్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, అధికారులు ప్రయాణించే ఈ మార్గంలోనే సమస్య ఉన్నా పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే 5వ వార్డులో మెజారిటీ మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయని, నిత్యం చిన్నపాటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని వార్డు ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను నిర్మించిన అధికారులు రోడ్డు రీ-కార్పెటింగ్ సమయంలో మ్యాన్‌హోల్స్ ఎత్తును సరిచేయకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పురపాలక సంఘం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వెంటనే స్పందించి రోడ్డు మట్టానికి సమాంతరంగా మ్యాన్‌హోల్ మూతలను సరిచేసి, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


మున్సిపాలిటీ కార్యాలయానికి దగ్గరలో ప్రమాదకరంగా మ్యాన్ హోల్

## మహిళల సమస్యలకు నేరుగా పరిష్కారం

- నేడు జన్ సున్వాయ్
- మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్‌లో జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ సమక్షంలో నిర్వహణ
- మహిళలు నేరుగా హాజరై వాక్?ఇన్ ఫిర్యాదులు ఇవ్వవచ్చు: కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళల సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న "మహిళా జన్ సున్వాయ్" కార్యక్రమం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం నేడు మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, వాయుపురి కాలనీ, నేరేడ్‌మెట్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ అధ్యక్షతన జరగనుంది. కార్యక్రమంలో జిల్లాలోని మహిళలకు సంబంధించిన వివిధ సమస్యలు, ఫిర్యాదులను అధికారులు పరిశీలించనున్నారు. అలాగే మహిళలు నేరుగా హాజరై తమ సమస్యలను తెలియజేయడానికి వాక్?ఇన్ ఫిర్యాదులను కూడా స్వీకరించనున్నారు. ఈ అవకాశాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మహిళలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఒక ప్రకటనలో బుధవారం కోరారు. మహిళల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 11):** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహా అన్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంటలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నోహా మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి నెల రోజుల పాటు కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని అన్నీ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. టీకా వేయించడంతో పశువులు, ముఖ్యంగా దూడలు మృతి చెందకుండా కాపాడుకోవచ్చు అన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు పరమేశ్, సిబ్బంది వెంకటయ్య, శేఖరయ్య, రాకేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 10వ క్లాస్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నుల పంపిణీ

**యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 11):** మండలం పరిధిలోని జుంటుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల తరపున హాజరైన వారు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే పరీక్ష ప్యాడ్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదో తరగతి జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు (టర్నింగ్ పాయింట్) అని, దీనిని విజయవంతంగా అధిగమిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్



గౌడ్, సిహెచ్ రాములు, సురేష్ గౌడ్, శాంతప్ప, జిలాని, రామయ్య,ఆర్మీ ప్రకాష్ గ్రామ ఉప సర్పంచ్ పూర్వ విద్యార్థి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జనగాంలో ఘనంగా శీనన్న జన్మదిన వేడుకలు


పెద్దేముల్ మండల జనగాంలో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుతున్న దృశ్యం

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి-11):** పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో మంగళవారం రాత్రి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సోదరుడు ఆర్భీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి , గ్రామ పంచాయతి వార్డు సభ్యుడు దోరోళ్ల మదుసుదన్‌రెడ్డి, రాంరెడ్డి, శివకుమార్ చెక్కల, బసిరెడ్డి, కె. మల్లెశం, ఆనంత్‌రెడ్డి, చెక్కల నర్సిములు, రాంచెంద్రారెడ్డి ,మంబాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ, చెక్కల అంతప్ప,సత్యనారాయణ, బుగ్గారెడ్డి, కల్వ నాగయ్య, కర్రె మల్లెశం, బుల్ల శివకుమార్, కంద్యారెడ్డి, పట్లోళ్ల ముకుందురెడ్డి, బుల్ల మల్లప్ప, ఆంజిల్‌రెడ్డి,బుల్ల మల్లెశం, ప్రకాష్‌రెడ్డి, ఉదయకుమార్, సంధ్యప్ప, గడ్డం మల్లప్ప, రాములుతో పాటు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పేదలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి నాయకులు మనకు ఎంతో ముఖ్యం అన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 11):** కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో సీసీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డును మంజూర్ చేసిందని తెలిపారు.పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలు,తండాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేందర్, ఉపాధిహామీ పీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, వార్డు సభ్యులు, మోహన్, సాయిలు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్‌పాష, లక్ష్మణ్, మహేశ్, చిన్నయ్య పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు ఉద్యోగుల జేఏసీ శుభాకాంక్షలు

- ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి సహకారం కోరిన ప్రతినిధులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ బి. రవి ప్రకాష్ అధ్యక్షతన ప్రతినిధుల బృందం బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో సహకారం అందించాలని కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. రవి ప్రకాష్ (చైర్మన్ టీజీ ఈజెఏసీ మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా), వై. రమేశ్వర్ గౌడ్ (అదనపు జనరల్ సెక్రటరీ), బి. వెంకటేశ్వర్లు (కో?చైర్మన్), ఎం. మధన్ రెడ్డి, ఎం. విఠల్, ఎం. శ్రీనివాస్ (వైస్ చైర్మన్‌లు), బి. భారత్ కుమార్ (డిప్యూటీ సెక్రటరీ), యాదగిరి, మహేష్, శ్రీనివాస్, నాచారయ్య, శ్రీనివాస్ (టీఎన్జీవో స్ మల్కాజ్‌గిరి యూనిట్ సెక్రటరీ), కలెక్టర్ కార్యాలయ టీఎన్జీవో స్ అధ్యక్షుడు కార్తిక్, సెక్రటరీ అక్షయ్, ఉమాకాంత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగర్ సౌత్ కాలనీ అభివృద్ధికి నిధులు కోరుతూ కేఎల్ఆర్‌కు వినతి



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 11):అల్మాస్ గూడ గ్రామ పరిధిలోని విశాఖ నగర్ ఫేస్1 సౌత్ కాలనీ 57వ డివిజన్, నాదర్ గుల్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డిని విజ్ఞప్తితో కోరారు. ఈ మేరకు బుధవారం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కలిసి కే ఎల్ ఆర్ కి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు.

వెంటనే కే ఎల్ ఆర్ స్పందించి ఈ సమస్యలను సానుకూలంగా పరిగణించి త్వరలోనే శంషాబాద్ జోన్ కమిషనర్‌తో చర్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల పనులకు తగిన ఎస్టిమేట్లు సిద్ధం చేయిస్తామని తెలిపారు. అలాగే ఈ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించే అంశంపై జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుతో కూడా చర్చిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 57వ డివిజన్ పరిధిలోనే కాకుండా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో కూడా పలు మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం వందల కోట్ల రూపాయల నిధులు అవసరమని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సభ్యులు యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, శివ, ప్రసాద్ చారి, పవన్, రాజేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు కేఎల్ఆర్ ఆశీర్వాదం

### పెత్తుల యాదిరెడ్డి కుటుంబానికి పరామర్శ





బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 11):మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నాదర్ గుల్ గ్రామంలో పర్యటిస్తూ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల వివాహం చేసుకున్న నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు గుండెపోటుతో మృతి చెందిన పెత్తుల యాదిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ డివిజన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామంలో బంగారి శ్రీనివాస్ నివాసానికి వెళ్లిన కే ఎల్ ఆర్ ఇటీవల వివాహం చేసుకున్న వారి కుమార్తె మాధురి కార్తీక్ దంపతులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండునూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. అలాగే కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆప్యాయంగా మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. అంతకు ముందు తుక్కుగూడలో జరిగిన మరో వివాహ కార్యక్రమానికి హాజరైన ఆయన, పెళ్లి కొడుకుకు అభినందనలు తెలియజేసి కొత్త జీవితాన్ని సంతోషంగా ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పెత్తుల యాదిరెడ్డి కుటుంబాన్ని కూడా కే ఎల్ ఆర్ పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, ముఖ్యంగా కుమారుడికి మనోధైర్యం నూరిపోశారు. యాదిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాదర్ గుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణను పట్టించుకోని రేవంత్ సర్కార్...ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శ



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 11): మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న మంత్రాల చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. చెరువు పరిసరాల్లో ఉన్న వాకర్స్‌తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా చేపట్టిన చెరువుల సుందరీకరణను ప్రశంసించడం మంచిదేనని, అయితే హైడ్రా పరిధిలో ఉన్న చెరువులతో పాటు మిగిలిన చెరువులను కూడా అదే విధంగా అభివృద్ధి చేసి సుందరీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వందలాది చెరువులను అభివృద్ధి చేసి సుందరీకరణ చేసినప్పటికీ ప్రస్తుతం సరైన నిర్వహణ లేకపోవడం వల్ల చెరువులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాల చెరువులో గడ్డి, గుర్రపు డెక్కన్ పెరిగి శానిటేషన్ సరిగా లేకపోవడంతో ప్రతిరోజూ వాకింగ్‌కు వచ్చే వందలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెరువు పరిసరాల్లో దుర్వాసన వస్తోందని వాకర్స్ కూడా తమకు తెలియజేశారని పేర్కొన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ గడిచిన రెండు సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ఓపెన్ జిమ్ పరికరాలు, చిల్డ్రన్స్ పార్క్ వంటి సదుపాయాలు దెబ్బతింటున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది సరైన శానిటేషన్ చర్యలుచేపట్టకపోవడంతో చెరువు పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. అంతేకాకుండా చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి మంత్రాల చెరువులో పెరిగిన గుర్రపు డెక్కన్ తొలగించి చెరువును శుభ్రపరచాలని, అలాగే ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి దోమల సమస్యను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. చెరువు నిర్వహణ బాధ్యతను శాశ్వతంగా ఒక సంస్థకు లేదా బాధ్యత గల వ్యక్తికి అప్పగిస్తే నిర్వహణ సక్రమంగా సాగుతుందని సూచించారు. అలాగే చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత లేకుండా నాసిరకంగా జరుగుతున్నాయని పేర్కొంటూ, పనులను నాణ్యంగా పూర్తి చేసి ప్రజలకు

అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు వంటి అవసరాల కోసం స్థలాన్ని గుర్తించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ఈ విషయంపై జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించాలని ఆమె అన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఎం సీ డి సీ, డీఈ, సానిటేషన్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీర్‌పేట్‌జిల్లెలగూడ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ జడ్.పి. హైస్కూల్‌లో నిధుల దుర్వినియోగం ఆరోపణలు పాఠశాల ముందు బీజేపీ ధర్నా...

బాలాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 11):మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో ఉన్న బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ కార్పొరేషన్ నిధులు, పీ ఎం,ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం బడంగ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. బీజేపీ నాయకులు మాట్లాడుతూ... బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న సమయంలో పాఠశాలలో బాత్రూమ్‌ల నిర్మాణం కోసం సుమారు రూ.40 లక్షల నిధులు మంజూరు చేసినప్పటికీ, ఆ నిధులతో తగిన పనులు చేపట్టలేదని ఆరోపించారు. స్థానిక నాయకుడు కాంట్రాక్టర్ కలిసి శిథిలావస్థలో ఉన్న భవనానికి కేవలం నామ మాత్రపు మరమ్మత్తులు మాత్రమే చేసి, భారీ మొత్తంలో నిధులను దుర్వినియోగం చేశారని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే శంషాబాద్ జోనల్ కమిషనర్, బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పీఎం,ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం కింద పాఠశాల అభివృద్ధి కోసం మంజూరైన రూ.10 లక్షల నిధులు కూడా సక్రమంగా వినియోగించలేదని ఆరోపించారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే లక్షల రూపాయల బిల్లులు చూపించి నిధులు స్వాహా చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో పాఠశాల ఉపాధ్యాయుడు ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. నిధుల వినియోగంపై ప్రశ్నించగా ఉపాధ్యాయుడు రామానుజన్ రెడ్డి స్పష్టతలేని, పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారులు



విజిలెన్స్ విభాగం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్లు కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ రావుల మల్లేష్, మహిళా మోర్చా నాయకులు పద్మజ, కావ్య, అరుణ, రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, జగదీశ్వర్ రాజు, బిట్టు, కళ్లెం మురళీధర్ రెడ్డి, రామాచారి, యాదిరెడ్డి, క్యారాగారి అరవింద్, తీగల సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, గిరి, శ్రీను నాయక్, అంతడుపుల మహేందర్, ఆంజనేయులు, రాహుల్, ప్రవీణ్, కిరణ్, శివ, సతీష్, నందా తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం జాంద్రా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

**- మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బి. శ్వేత చంద్రబాబు గౌడ్ - ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వైస్. ఎం పి పి. చంద్ర బాబు గౌడ్**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:10): మంగళ వారం నాడు ఉదయం స్థానిక. జాంద్రా పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కినూతనంగా ఎన్నికైన. పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. మాజీ వైస్. ఎం పి పి. చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ మన షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ బలహీన వర్గాల ఆశజ్యోతి మన ఎమ్మెల్యే శంకరన్న చొరవతో మన గ్రామానికి నూతనంగా 36 విద్యుత్ స్తంభాలను మంజూరీ చేశాడని ఆయన తెలిపారు. ఇక గ్రామం మొత్తం వెలుగులు విరజి మ్మితయని చంద్ర బాబు గౌడ్ తెలిపారు. అనంతరం సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు బి. శ్వేత చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ గల్లీలో చూసిన వెలుగులే వెలుగులు ఉంటాయి అని ఆమె తెలిపారు. గ్రామంలోని ప్రధాన వీధులలో ఐ మాక్స్ లైట్ల కు 18 లక్షల రూపాయల తో లైట్లను బిగిస్తమని, అలాగే 46 లక్షలతో రోడ్లు వేయడం జరుగుతుందని సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి మరియు జాం ద్రా సంఘానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ హాజ్జు మాట్లాడుతూ జంద్రా సంఘం వారు ఈ రోజు గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యుల కు ఘనంగా సన్మానం చేశారు అని ఆయన అన్నారు. జాన్ ద్రా కులస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఉప సర్పంచ్ హజ్జూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు పోగుల ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో సి సి రోడ్లు డ్రైనేజీ, వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ శ్వేత కు, పాలక వర్గం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ బట్టోల్ల సుగుణసుందరి చిన్నయ్య



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 11):** దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణం పనులను గ్రామ సర్పంచ్ బట్టోల్ల సుగుణసుందరి చిన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసన్న గౌడ్, వార్డు సభ్యులు బిచ్చయ్య, కుంట మల్లయ్య,బొంగు మొగులయ్య, పెద్ద మల్లయ్య,వెంకటయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11):** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా హర్షిత, కలెక్టర్‌గా మాధురి, డీఈవోగా తరుణుమ్, ఎంఈవోగా అభినయ, వైద్యురాలిగా అనిత, రాజకీయ నాయకులుగా లోకేశ్, నాగ నక్షిత్‌తో పాటు 43 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్వయం పరిపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాఘువేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు హైమద్, అన్వర్, జనార్ధన్, కవిత, స్వరూప, అపర్ణ, సన, శ్రీలత, నవనీత, సాగరిక, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం శరీరానికే కానీ ఆత్మవిశ్వాసానికి కాదు

**హెలెన్ కెల్లర్ స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవం సభలో మధుసూదనాచారి**

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : వైకల్యం అనేది శరీరానికే కానీ ఆత్మవిశ్వాసానికి కాదని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత ఎస్. మధుసూదనా చారి అన్నారు. దివ్యంగ మహిళా సాధికారత సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు – 2026 రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్. మధుసూదనా చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెలెన్ కెల్లర్ జీవితం కోట్లాది మందికి స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలకు అనుగుణంగా, అడ్డంకులను అధిగమించి విజయం సాధిస్తున్న మహిళలను గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు అవార్డుల ద్వారా మరింత మంది మహిళల్లో స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో విశేష సేవలందించిన ప్రతిభావంతులకు హెలెన్ కెల్లర్ స్త్రీ శక్తి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బిజెపి ఆండాలు, సన, పద్మ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగిరిలో మహిళా అనుమానాస్పద మృతి

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 11):** మండలం లోని కుప్పగిరి గ్రామం లో గుండాల కృష్ణ వేణి 30సం,అనుమానాస్పద మృతి,రెండు రోజుల క్రింద భూమి గొడవ జరిగింది అని గుండాల అశోక్ తెలిపారు. గ్రామ పెద్దలు సమక్షంలో సమస్య ను పరిష్కారం చేసుకొని ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి 9 గంటల సమయంలో మదరప్ప కుటుంబ సభ్యులు వచ్చి మా పైన గొడవ చేశారు అని తెలిపారు. మాదారప్ప, అనిత, సాయప్ప, చంద్రమ్మ, కృష్ణ, శ్రీనివాస్, రవి,శివ, అందరు కలిసి మాపై దాడి చేశారు అని అశోక్ తెలిపారు. రాత్రి మా గ్రామం లో మార్కండేయ ఆట చూడడానికి ఊర్లోకి వెళ్ళాము అట చూడడానికి ఊర్లలో వెళ్ళాము అని తెలిపారు. మళ్ళీ పదకొండు గంటలకు ఇంటికి వచ్చి పండుకున్నామని అన్నారు. మధ్యరాత్రి లేచి చూసిన మా భార్య పండుకొనే ఉందని తెలిపారు. అనంతరం ఉదయం 6 గంటలకు లేచి చూడగానే నా భార్య కనిపించడం లేదని చుట్టుపక్కల వాళ్లకు తెలిపారు, మా అన్న భార్య కోటంలోకి



కట్టెలకు వెళ్లి చూడగా దూలానికి చున్నీతో వేలాడుతూ కనిపించిందని తెలిపారు. మదరప్ప కుటుంబ సభ్యులు మధ్య రాత్రిలో నా భార్యపై దాడి చేసి చంపి మా ఇంటి పక్కల కోటం లో వేలాడదీశారని తెలిపారు, నాపిల్లలకు నాకు రక్షణ కల్పించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. గుండాల అశోక్ తెలిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని సీఐ శ్రీధర్ ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

# శామీర్పేట్ డివిజన్‌లో సిటీ బస్సులు పెంచాలి

- హకింపేట్ డిపో మేనేజర్‌కు మహిళా శక్తి మై వాయిస్ వినతి

**షామీర్ పేట,మేజర్ న్యూస్(మార్చి 11):** మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ డివిజన్ పరిధిలో గ్రామాలకు సిటీ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో హకింపేట్ బస్ డిపో మేనేజర్ సరితా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. శామీర్పేట్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో నివసిస్తున్న విద్యార్థులు, రైతులు మరియు గ్రామ ప్రజలు సిటీ బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు చదువులకు, ప్రజలు ఉద్యోగాలు మరియు ఇతర పనులకు వెళ్లడంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలకు బస్సులు లేకపోవడం, గమ్యం యాప్‌లో కూడా సరైన సమాచారం కనిపించకపోవడం వల్ల ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై గతంలో కూడా డిపోకు వినతులు అందించినప్పటికీ ఇంకా పరిష్కారం కాలేదని చెప్పారు. కాబట్టి ఈ సమస్యపై తక్షణమే స్పందించి



డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేస్తున్న మై వాయిస్ సంఘం

శామీర్పేట్ డివిజన్ పరిధిలో బస్సుల సంఖ్యను పెంచి అవసరమైన మార్గాల్లో సిటీ బస్సులను పునరుద్ధరించాలని మహిళా శక్తి మై వాయిస్ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మరాశి పేట మాజీ ఎంపీటీసీ ఇందిరా రెడ్డి, మహిళా శక్తి ట్రెజరర్ రమేష్ అంబటి, ఎం. రమ్య, రజిని, పి. వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం 2026 మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన అవసరం

**డాక్టర్ జి. సత్యనారాయణ( కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్)**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి రెండో గురువారం నిర్వహించే ప్రపంచ కిడ్నీ దినోత్సవం ను ఈ ఏడాది మార్చి 12న నిర్వహించారు. ఈసారి దినోత్సవానికి ” (అందరికీ కిడ్నీ ఆరోగ్యం ప్రజల సంరక్షణ, భూమి పరిరక్షణ) అనే థీమ్‌ను నిర్ణయించారు. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ అనుసంధానమై ఉందని అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి. సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రపంచంలో కోట్లాది మంది క్రానిక్ కిడ్నీ వ్యాధుల తో బాధపడుతున్నప్పటికీ ప్రారంభ దశల్లో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడం వల్ల చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశం లో కిడ్నీ వ్యాధులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా డయాబెటిస్ హైప్రోటెన్షన్ ఉన్నవారిలో మూత్రపిండాల సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని వివరించారు. అంచనాల ప్రకారం దేశంలో సుమారు 20 లక్షల మంది వరకు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. కిడ్నీలు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం, ద్రవ సమతుల్యతను కాపాడటం, రక్తపోటును నియంత్రించడం వంటి కీలక పనులు నిర్వహిస్తాయని ఆయన తెలిపారు. మధుమేహం ఎక్కువకాలం నియంత్రణలో లేకపోతే కిడ్నీ నరాలపై ప్రభావం చూపి పనితీరును దెబ్బతీస్తుందని, అలాగే అధిక రక్తపోటు కూడా మూత్రపిండాలకు నష్టం కలిగించే ప్రధాన కారణమని చెప్పారు. కిడ్నీ వ్యాధి ప్రారంభ దశలో అలసట, కాళ్లలో వాపు, మూత్రంలో మార్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చని ఆయన వివరించారు. పరిస్థితి తీవ్రమైతే డయాలసిస్, కిడ్నీ ట్రంప్లెంట్ అవసరం వచ్చే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల మధుమేహం, హైబీపీ ఉన్నవారు క్రమం తప్పకుండా కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

రక్తపోటును 130/80 లోపే నియంత్రణలో ఉంచడం, ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, నియమిత వ్యాయామం చేయడం, సరైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ జి. సత్యనారాయణ తెలిపారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తిస్తే కిడ్నీ వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందని ఆయన సూచించారు.

# పాలిటెక్నిక్ కోర్సు పైన అవగాహన సదస్సు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నందనవనం పరిధిలో ఉన్న ఏకలవ్య హైస్కూల్లో పదో తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్స్ పైన హస్తినాపురం బిజెపి అధ్యక్షులు ఎరుకుల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా బలహీన కుటుంబాల విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సులు దోహదపడతాయన్నారు. పాలిటెక్నిక్ చదువు అంటే మూడు సంవత్సరాల్లోనే ఒక వృత్తి నేర్చుకొని స్వయం ఉపాధి లేదా ఉద్యోగం పొందే బంగారు అవకాశం అని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని, ఆ లక్ష్యానికి పట్టుదల మరియు ఇష్టం తోడైతే విజయం వరిస్తుందని సూచించారు.

అదేవిధంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాస్తున్న ముగ్గురు విద్యార్థులకు పరీక్ష రుసుము బిజెపి నాయకులు అందించారు.పదో తరగతి బోర్డు ఎగ్జామ్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ 27 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందించి ముందస్తు విషెష్ తెలిపారు. పేద విద్యార్థులకు భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు గౌడ్ , గౌని వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, చందు, గోవర్ధన్ యాదవ్,, నరేష్, రాము, శ్రీకాంత్, మమత, అనురాధ,పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో కబ్జాకు గురైన స్థలాలను వెంటనే కాపాడాలి

- అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం
- 111 జివో లో అక్రమ కట్టడాలకు అధికారుల అండదండలు
- నామ మాత్రపు నోటీసులు ఇస్తూ, అక్రమ కట్టడాలకు మున్సిపల్ అధికారుల వత్తాసు
- శంకర్‌పల్లి మున్సిపాలిటీ పై జిల్లా అధికారుల పర్యవేక్షణ కనుమరుగు




శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చి 11) శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని 14 వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో కబ్జాకు గురైన స్థలాలను, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని బిజెపి పార్టీ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్ అన్నారు. బుధవారం రోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీలో గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాలు, అక్రమ కట్టడాలపై తాము ఎన్నిసార్లు అధికారులను కలిసిన మున్సిపల్ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆమె అన్నారు. చేవెళ్ల రోడ్డు నుండి శ్రీరామ్ నగర్ కాలనీలోకి వెళ్లే దారిలో 60 ఫీట్ల రోడ్డును కొంతమంది, అధికారుల అండదండలతో అక్రమ కట్టడాలు నిర్మించిన, మున్సిపల్ అధికారులు మాత్రం వారికి వత్తాసు పలుకుతూ తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆమె అన్నారు. గతంలో కనబడని అక్రమ కట్టడాలు, తాము ఇంటిముందు చిన్నగా నిర్మించిన బాత్రూంను, మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడం అని తొలగించారని అన్నారు.తాము బిజెపి పార్టీ అని, కొంతమంది కావాలని అధికారులతో కుమ్మక్కై తమపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు నిజంగా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే, శ్రీరామ్ నగర్ లో నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాము మున్సిపల్ అధికారులను కలిసి ఫిర్యాదు చేసామని తెలిపారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ ను కలిసి అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు.

శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో 111 జీవో పరిధిలో అక్రమ కట్టడాలు ఎన్ని నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు దినపత్రికలలో వార్తలు వస్తున్నా, నామమాత్రపు నోటీసులు ఇస్తూ, వారి వద్ద ముడుపులు తీసుకొని వారికి అండదండలు చేకూరుస్తున్నారు. 111 జివో లో ప్రధాన రోడ్డుపైనే తమకిష్టానుసారం కొందరు వ్యక్తులు పారి షెడ్లను నిర్మిస్తున్న, మున్సిపల్ అధికారుల చూపు వారిపై పడటం లేదని కొందరు విమర్శిస్తున్నారు. 111 జివో లో గత కొంతకాలంగా ఇండ్లు నిర్మిస్తున్న, వాటికి నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తూ వారి వద్ద లక్షల్లో ముడుపులు తీసుకొని, వారికి దాసోహం అంటున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులకు 111 జివో నిబంధనలు పాటించవా అని కొందరు ఆశ్చర్యపోతున్నారు. మున్సిపల్ పరిధిలో 111 జివో లో ఫామ్ హౌస్ ల పేరుతో అక్రమ కట్టడాలు నిర్మిస్తే, మున్సిపల్ అధికారులు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో ఇంటి నెంబర్ కు లక్షల్లో వసూలు చేస్తూ వారికి అండదండలు అందిస్తున్నారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో బహుళ అంతస్తుల లో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ల పేరుతో సెల్లార్లు నిర్మించుకొని, వాటిని అధిక మొత్తంలో కిరాయిలకు ఇస్తూ, వాటిలో వ్యాపారాలు కొనసాగిస్తున్న సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం వారికి ఏమీ కనబడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా సంబంధిత అధికారులు వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు ఒక్కరోజు హడావిడి







చేస్తున్న మున్సిపల్ అధికారులు, తిరిగి మళ్లీ వారి ముడుపుల కోసం అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో వెంచర్లలలో పార్కు స్థలాలకు ఇచ్చిన 10% స్థలలు కబ్జాకు గురైన, మున్సిపల్ ఏర్పడి ఇన్ని రోజులైనా వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటల్ కేంద్రంలో కబ్జాకు గురైన పార్కు స్థలాలను వెంటనే గుర్తించి వాటిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నానో యూరియా మరియు నానో డీ ఏ పి వల్ల రైతులకు ఎన్నో లాభాలు

### - మండల వ్యవసాయాధికారి రాజేందర్ రెడ్డి

జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:( మార్చి: 11): ఎదిర రైతువేదికలో వ్యవసాయశాఖ అధ్వర్యంలోఆత్మ పథకం కింద వివిధ పంటల్లో ఎలా వాడాలో నానో యూరియా మరియు నానో డీ ఏ పి. ల గూర్చి రైతులకు అవగాహన చేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై అవగాహన శిక్షణ నిర్వహించడం జరిగింది అని రాజేందర్ రెడ్డి తెలిపారు. మనం ప్రస్తుతం వాడుతున్న యూరియా కంటే నానో యూరియా లో ఎంతొ లాభదాయకంగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ నానో యూరియా ఇది నేరుగా ఆయా పంటల ఆకులపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమ్మోనికల్ నై ట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపం లో కి మారి మొక్క అంతటికీ 80./. శాతం లాబమౌతుందని రాజేందర్ రెడ్డి తెలిపారు. వాతావరణానికి ఎటువంటి హానికరం చేయదని తెలిపారు. రైతులకు ముఖ్యంగా ఎరువుల నియంత్రణ పాటించాలని సూచించారు. ఈనాటి ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు ముందుకు వేయాలని ఆయన అన్నారు. ఇలా చేస్తే మనకు ఎంతో అవసరం అని ఆయన అన్నారు. రైతులు మాత్రం పంట బాగా రావాలని ఒకే సారి అధికంగా ఎరువు లు వాడడం వల్ల మొక్కలకు లేని రోగాల బారిన పడినట్టే అని ఆయన అన్నారు. మీరు ఇప్పటికైనా నేను మీకు సూచించిన నానో యూరియా మరియు నానో డీ ఏ పి లను తక్కువ మోతాజులో వాడి అధికలబాలను పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సోనీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## పాడిరైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్ రైతులకు సూచించారు. పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో తలకొండపల్లి గ్రామంలో పశువైద్య సిబ్బంది ఉచితంగా ఆవులు, గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్‌ముదిరజ్ పాల్గొని పశువులకు టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్‌ముదిరాజ్, వార్డు సభ్యులు వెంకటేష్‌యాదవ్, మండల పశువైద్య అధికారి విజయ్‌కుమార్, యాదగిరి, సునిల్, అశోక్, చుంద్యా, నాయకులు మల్లేష్, అశోక్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణ కార్యక్రమం



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 11)షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో ఈ నెల 12వ తారీఖున షాబాద్ మండల వ్యవసాయ అధికారి విజయచంద్ర ఆధ్వర్యంలో షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారిచే పంట ప్రదర్శన, రైతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని షాబాద్ వ్యవసాయ అధికారి విజయచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన విత్తనాలు, పంటల నిర్వహణ, నూనె గింజ పంటల సాగు, రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిపుణులచే రైతులకు వివరంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# బదిలీపై వెళ్తున్న సిఐకి సత్కారం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 11)స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐగా విధులు నిర్వర్తించి, బదిలీపై తలకొండపల్లి ఎస్ హెచ్ ఓ గావెళ్తున్న జానకిరామ్ రెడ్డిని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని 11 నెలలుగా ఆమనగల్లు స్టేషన్ లో విధులు నిర్వర్తించి,సర్కిల్ పరిధిలోని ప్రజలకు శాఖా పరంగా ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు

## ఆమనగల్లు ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 11) స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన జానకి రామ్ రెడ్డి తలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో షాద్నగర్ పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఆమనగల్లు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన ఆయనకు. కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# చౌదరి గూడెంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### - ఇంద్రా నగర్ సర్పంచ్ మహబూబ్ బీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:10): మంగళ వారం నాడు చౌదరి గూడెం లో ఘనంగా ఇంద్రా నగర్ సర్పంచ్ మహబూబ్ బీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. చౌదరి గూడెం లో నీ ముస్లింలు చుట్టుపక్క గ్రామాల ముస్లింలు పాల్గొన్నారని సర్పంచ్ మహబూబ్ బీ తెలిపారు. ఈ విందు హిందూ ముస్లిం లు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల కు విందు ఏర్పాటు చేశామని చెప్పారు ఈ కార్యక్రమంలో సయ్యద్ హాఫిజ్, అక్రమ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మాజీ ఎం పి టి సి మణయ, మాజీ ఎం పి టి సి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, అన్వర్, ఇంద్రా నగర్ జబ్బార్, మల్లేశ్, వర్కల శివ రాజు, కైసర్, సలాం, అసిఫ్, ఖ యు ము, మౌలానా, హజూ, జాని తదితరులు పాల్గొన్నారు.

# హిందూ, ముస్లింల సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

★ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ఆర్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 11) పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల సోదర భావాన్ని పెంపొందిస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, అల్లా ఆశీస్సులతో మనుషులంతా సోదర భావంతో ఉండాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా కృపతో రంజాన్ మాసంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పందెం కొండల్ యాదవ్, మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు ఆదిల్ల జంగయ్య, చింతకింది నవీన్ గౌడ్, పహాడీ షరీఫ్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా బిన్ అవధ్, జహీరుద్దీన్, నవాజ్, మేరాజ్ పటేల్, బొర్ర జగన్, వెంకటేష్, బబ్బు, మల్లికార్జున్, బాలాజీ, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జిల్లేడులో వాటర్ ట్యాంకుల శుభ్రం

- గ్రామ సర్పంచ్ బేక్కం మౌనిక శశిధర్




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:11): జిల్లేడు గ్రామంలో బుధవారం నాడు ఉదయం గ్రామంలోని వాటర్ ట్యాంకుల ను శుభ్ర ము చేయడం జరిగింది అని సర్పంచ్ మౌనిక శశిధర్ తెలిపారు. అమే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా రోజువారీ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత, యాదయ్య, మాశుల నరేశ్, సంధ్య వెంకటేశ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో పేదలకు దానం చేయాలి: సౌద్ పటేల్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 11):రంజాన్ మాసంలో ధనవంతులు తమ దణంలోని కొంత భాగాన్ని పేదలకు దానం చేయాలనీ జల్ పల్లి జమే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సలాఉద్దీన్ సౌద్ పటేల్ అన్నారు. మంగళవారం రాత్రి జల్ పల్లి జమే మస్జిద్ లో తెలంగాణ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇచ్చిన రంజాన్ తోహఫా, కుర్తా పైజమా, చీర, షర్ట్ షాల్వార్, ల కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు. రంజాన్ మాసం లో పేదలకు ఒక్క రూపాయి దానం చేస్తే డెబ్బయ్ రూపాయలు దానం చేసిన పుణ్యం లభిస్తుందనికావున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో ఉండే పేదలకు దానం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీలకు అతీతంగా మైనారిటీ సోదరులు, సాయిద్ పటేల్, నాజీబ్ పటేల్, సయ్యద్ అబ్బాస్, షేక్ జహీరుద్దీన్, సయ్యద్ నవాజ్, మేరాజ్ పటేల్, సయ్యద్ సలీమ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ



తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 11) : వేసవి కాలంలో రైతులు ఆరుతడి పంటల పైన దృష్టి సారించాలని ఉద్యాన శాఖ అధికారి హిమబిందు తెలిపారు, తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో బుధవారం కూరగాయల విత్తనాలు పంపిణీ కార్యక్రమం లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆద్వర్యంలో అందిస్తున్న వివిధ సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ సీతారాం, పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, రబ్బానీ, రైతులు మల్లె మొగ్గలు వెంకటయ్య, బొచ్చుపల్లి రాములు, టేకురి రాములు, మేలిగిరి రాములు, లక్ష్మణ్, రమేష్, నవీన్, మల్లెమొగ్గల యాదయ్య, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయమ్మ పూలే గారి వర్ధంతి సందర్భముగా ఉచిత సేవలు కార్యక్రమలు రెడ్ క్రాస్ సోసైటి మండల శాఖ కన్వీనర్ కోడిచెర్ల రమేష్

హైదరాబాద్,మేజర్ న్యూస్  సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన వీరవనిత అదేవిధంగా అదేవిధంగా మహిళల కోసం విద్యకు పునాది వేసిన గొప్ప మహనీయురాలు సమాజంలో అసమాతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అయినటువంటి గొప్ప త్యాగశీలనటువంటి సావిత్రి పూలే అమ్మగారి వర్ధంతి పురస్కరించుకున్న సందర్భంగా నా వంతు సేవా రూపంలో యూసఫ్ గూడా లో ఉన్నటువంటి శిశు విహార్  లో ఉన్న మెంటల్ దివ్యాంగులకు ఉచితముగా కటింగ్ చేయడం జరిగింది ఒక గొప్ప వీరవనిత అయినటువంటి వర్ధంతి రోజు సేవ చేసే భాగ్యం దొరకడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అదేవిధంగా ఇలాంటి గొప్ప వారికోసం ప్రతి ఒక్కరం ఏదో విధంగా సహాయ సహకారాలు అందించడం  సేవ చేయడము ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి . ప్రతి ఒక్కరము వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరుకుంటూ సావిత్రిబాయి పూలే అమ్మగారి వర్ధంతి కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈరోజు నాకు సహాయంగా వచ్చినవారు గోవింద్ బాక్స్ శ్రీనివాస్ గారు మరియు చింతాడ శ్రీహరి పాల్గొన్నారు.

# కందుకూరులో ఉల్లాస్ కార్యక్రమం



కందుకూరు,మేజర్ (మార్చి 11): 15 ఏళ్ళు పైబడిన నిరక్షరాస్యులకుఅక్షరజ్ఞానం కల్పించే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించారు.మగళవారం రాత్రి మండలంలోని డిల్లీ నుండి వచ్చిన ఉల్లాస్ టీం గుమ్మడవెల్లి,గుమ్మడివెల్లి తండా,జైత్వారం, సాయిరెడ్డిగూడలో పర్యటించి ప్రత్యక్షంగా వీక్షించారు.మండలంలో ఉల్లాస కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులను,వీవోఏ, విలేజీ టీచర్లను అభినందించారు. కార్యక్రమంలో డిల్లీ టీమ్ సభ్యులు, జిల్లా ఇంచార్జీ అనిత, ఎంఈవో నర్సింహ,మండల రిసోర్స్ పర్సన్స్ నజీర్,రామలింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి  విరాళం





తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 11) : లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తన వంతు సహకారంగా గుడి నిర్మాణం కోసం 10వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ శేఖర్యాదవ్ కోరారు. ఈ సందర్భంగా లింగంధన గ్రామ సర్పంచ్ నగిళ్ళ వెంకటేష్  సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ను, వార్డు సభ్యులు అల్లాజీ గౌడ్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామానికి చెందిన నర్సింహ,  శివ, సాయి కుమార్, ఆలయ కమిటి సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

# భారీగా ఎన్డిపిఎల్ మద్యం పట్టివేత

### రూ.3.68 లక్షల మద్యం స్వాధీనం.18 కేసులు నమోదు

హైదరాబాద్,మేజర్ న్యూస్

హైదరాబాద్ ఎక్సైజ్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు ఎయిర్పోర్టు నుంచి వస్తున్నటువంటి మద్యాన్ని పట్టుకున్నారు ఢిల్లీ గోవా ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బి సి అండ్ డి  టీముల సిఐలు భిక్షా రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి ఢిల్లీ గోవా నుంచి మద్యం వస్తున్నట్లుగా సమాచారం రావడంతో రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ బయట రోడ్డుపై వాహనాలు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 99 ఢిల్లీ గోవాకు చెందినటువంటి మద్యం బాటిల్లను సీజ్ చేశారు.శంషాబాద్ రోడ్డు లో శంషాబాద్ డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్, శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కిరణ్, చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ అర్. వెంకటెశ్వర్ రెడ్డి, శంషాబాద్ సిఐ దేవేందర్ రావు సిబ్బంది కలిసి ఎయిర్పోర్టు నుంచి వస్తున్న ఎన్డిపిఎల్ మద్యాన్ని పట్టుకోవడానికి శంషాబాద్ రోడ్ లో వాహనాలను తనిఖీ చేశారు.ఇతనికి లో 85 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.12 మంది పై కేసు నమోదు చేశారు.ఈ రెండు కేసుల్లో 1084  మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ మద్యం బాటిల్ల విలువ రూ.3.68 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.

# రవిర్యల పాఠశాలలో స్వ యం పరిపాలన దినోత్సవం

### - విద్యార్థులే ఉపాధ్యాయు లైనవేల



జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:( మార్చి: 11): మండల పరిధిలోని రావిర్యలా లో ఈ రోజు ఘనంగా స్వయం పాలనా దినోత్సవం కార్యక్రమం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, డీ ఈ ఓ గా సిద్దార్థ, ఎం ఈ ఓ గా అభిరామ్, ఎచ్ ఎం గా కీర్తన, కాంప్లెక్స్ ఎచ్ ఎం గా మారియా, వివిధ సబ్ జెక్ట్ ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తించారు అని పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విర సముద్రం ఎచ్ ఎం గణేశ్, తోటి ఉపాధ్యాయులు శివాజీ, రాములు, ఆఫ్రిన్, ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తిం చిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.